## మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు సమన్వయంతో పనిచేయాలి






ఆదివారం 19 జూలై 2026
పేజీలు : 8

# దండు కదిలిన గులాబీ..



### యువ సంగ్రామానికి పటాన్‌చెరు నుంచి భారీ ర్యాలీ

### 1200 వాహనాల్లో సరూర్‌నగర్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

### కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ అమలులో విఫలమైంది ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)**

యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేసిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి, మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువ సంగ్రామ సదస్సు'కు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో సుమారు 1200 వాహనాల్లో పార్టీ శ్రేణులు, యువత, నిరుద్యోగులు భారీగా తరలివెళ్లారు. పటాన్‌చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల గుండా ఔటర్ - మిగతా3లో

## పోలీసులలో వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకే పోలీసు డ్యూటీ మీట్‌ల నిర్వహణ

**జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ బృందాలను రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌కు ఎంపిక.**

**రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తమ జిల్లాలకు మంచి పేరు తీసుకురావాలి : జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీమ్‌లకు ఈ రోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జోనల్ పోలీసు డ్యూటీ మీట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి పోలీసు డ్యూటీ మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన - మిగతా3లో



## జూలై 20న ప్రజావాణి కార్యక్రమం రద్దు


### -- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 18:-** ఈ నెల 20వ తేదీ (సోమవారం) జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,వర్షపాతం, పంటల సాగు,గ్రౌండ్ వాటర్,విద్యుత్, తాగు నీటి సరఫరా,సీజనల్ **వ్యాధులనివారణ** నియంత్రణ చర్యలు తదితర అంశాలపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, అదే రోజు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. తదుపరి సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సదాశివపేటలో కన్నుల పండువగా

# పూరీ జగన్నాథ రథయాత్ర



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య అత్యంత ఘనంగా గురువారం నిర్వహించారు. స్థానిక మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో, అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) మార్గదర్శకత్వంలో ఈ శోభాయాత్రను వైభవంగా చేపట్టారు.

**భక్తిశ్రద్ధలతో సాగిన యాత్ర:**

స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ



రథయాత్ర గురు నగర్ కాలనీ వరకు అత్యంత వైభవంగా సాగింది. పూరీ జగన్నాథుడి రథాన్ని లాగేందుకు భక్తులు, విద్యార్థులు పోటీ పడ్డారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తుల జయజయధ్వానాలు, హరేకృష్ణ నామస్మరణతో సదాశివపేట వీధులు మారుమోగాయి.

**చిన్నారుల కోలాటాలు.. సాంస్కృతిక ప్రదర్శనలు:**

రథయాత్రలో మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రథాన్ని లాగుతూ భక్తిపాటలకు అనుగుణంగా చిన్నారులు వేసిన నృత్యాలు, కోలాటాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల కేరింతలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయని, ఈ వేడుక కన్నుల పండువగా సాగిందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రముఖుల భాగస్వామ్యం**

ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ఇస్కాన్ ప్రతినిధులు, మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం సంతోష్, నవనీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జగన్నాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్ఎస్‌కే సమాజ్ జోగిపేట నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సమాజ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యం: నూతన అధ్యక్షుడు రత్నపూరి వెంకటేష్**



**అందోల్, జూలై18, (ప్రజాజ్యోతి):** సోమ వంశ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి) సమాజ్ -- జోగిపేట (సంగారెడ్డి జిల్లా) నూతన కార్యవర్గాన్ని సమాజ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ఎన్నికలు ఐక్య వాతావరణంలో నిర్వహించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా నాయకత్వాన్ని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా రత్నపూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా రత్నపూరి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్ నందుకుమార్, సహాయ కార్యదర్శిగా పూజారి రమేష్, కోశాధికారిగా రత్నపూరి గోపీనాథ్, సహ కోశాధికారిగా మేఘరాజ్ రాజేష్ ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా రత్నపూరి నాగరాజు, రత్నపూరి చందర్, చవాన్ సిద్దేశ్ లను నియమించారు.

**సమిష్టి సహకారంతో ముందుకు**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రత్నపూరి వెంకటేష్ మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి సభ్యుడిని కలుపుకొని సమిష్టి



సహకారంతో సమాజ్ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువతను సమాజ్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు**

నూతన కార్యవర్గ సభ్యులకు సమాజ్ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో సమాజ్ మరింత అభివృద్ధి సాధించి, సభ్యుల ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి సభ్యుడికి నూతన అధ్యక్షుడు రత్నపూరి వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేజీబీవీ, యూఆర్ఎస్ సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

-మినిమం టైం స్కేల్, సర్వీస్ రెగ్యులరైజేషన్‌కు టీఎస్ యూటీఎఫ్ పోస్ట్‌కార్డు ఉద్యమం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 18:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నారాయణఖేడ్ మండలంలోని ఎంఆర్సీ కార్యాలయంలో శనివారం కేజీబీవీ, యూఆర్ఎస్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్ మాట్లాడుతూ.. కేజీబీవీ, యూఆర్ఎస్, సర్వ శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి పోస్ట్‌కార్డుల ద్వారా తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయడం, సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవు సౌకర్యాలు కల్పించడం, వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం, హెల్త్ కార్డులు ఇవ్వడం, కేర్‌టేకర్‌ను నియమించి రాత్రి డ్యూటీ నుంచి మహిళా ఉద్యోగులకు మినహాయింపు కల్పించడం, 29 రోజుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించడం, ఉద్యోగుల అర్హతలు, బాధ్యతలకు అనుగుణంగా కేడర్ డిజైన్ చేయడం వంటి అన్ని డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్, అర్జున్ ప్రధాన కార్యదర్శి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి రామ్ నాయక్‌తో పాటు సీఆర్పీలు, ఎంఐఎస్ సిబ్బంది, పీటీఐలు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అక్రమంగా చికెన్ వ్యర్థాల పారవేతపై మున్సిపాలిటీ కొరడా

పోసాన్‌పేట్ రోడ్డులో పట్టుకుని జరిమానా..

పునరావృతమైతే కఠిన చర్యలు: కమిషనర్ తిరుపతి



**అందోల్ జూలై 18, (ప్రజాజ్యోతి):** అందోలు--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పోసాన్‌పేట్ రోడ్డు ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో అక్రమంగా చికెన్ వ్యర్థాలను పారవేస్తున్న వ్యక్తిని మున్సిపల్ సిబ్బంది శనివారం పట్టుకుని జరిమానా విధించారు. కమిషనర్ తిరుపతి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా వ్యర్థాలను పారవేసిన వ్యక్తికి జరిమానా విధించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని కౌన్సెలింగ్ నిర్వహించారు. పరిశుభ్రతకు భంగం కలిగించే చర్యలను మున్సిపాలిటీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ.. పట్టణంలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చికెన్ వ్యర్థాలు లేదా ఇతర చెత్తను అక్రమంగా పారవేస్తే మున్సిపల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా పట్టణ పరిశుభ్రతను కాపాడడంలో సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహిందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల సహకారం అవసరం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జులై 18:** విద్యార్థులు ఉన్నత్తులుగా ఎదగాలంటే తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదవ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని జెడ్పిజిహెచ్ఎస్ పాఠశాలలలో శనివారం ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బాధ్యతగా పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తారని, విద్యార్థులు ఇంటికి వచ్చాక సరిగ్గా చదువుతున్నారా లేదా? హోంవర్క్ చేస్తున్నారా లేదా? ఏం చదువుతున్నారు?అంటూ పిల్లలను అడగడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి తమ కూతురు బాగా చదువుతుందా? అని తరగతి టీచర్ ను ఇతర ఉపాధ్యాయులను అడిగి తల్లిదండ్రులు తెలుసుకోవాలి అన్నారు. ఒకవేళ ఇంటివద్ద చదవకుండా, హోంవర్క్ చేయకుండా ఉంటే తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సలహాలు, సూచనలు ఇస్తేనే తప్పొప్పులు తెలుసుకొని విద్యార్థులను సక్రమ దారిలో పెట్టడానికి అవకాశం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాష, కవిత, గౌరమ్మ, అనురాధ, సౌమ్య, ఫయీమ్, శ్రీకాంత్, హాస్టల్ వార్డెన్ రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కంది సెంట్రల్ జైల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ




**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కందిలోని సెంట్రల్ జైలును జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు. జైలులోని బ్యారక్‌లు, గదులు, వంటగది మరియు జైలు ఆవరణను న్యాయమూర్తి క్షుణ్ణంగా పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, నిల్వ ఉంచిన బియ్యం, కూరగాయలను తనిఖీ చేశారు. అర్హులైన ప్రతి ఖైదీకి ఉచితంగా న్యాయవాదిని నియమించి, న్యాయ సహాయం అందిస్తామని భవాని చంద్ర భరోసా ఇచ్చారు. బెయిల్స్, ములాఖత్‌లు సమయానికి అందుతున్నాయా లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు ఆదేశాలు: ఖైదీల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జైలు నిర్వహణలో పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని జైలు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, జైలు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్, అడ్వకేట్లు మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు. ఖైదీల సంక్షేమం కోసం ఇలాంటి తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

## యువ సంగ్రామ సదస్సుకు సంగారెడ్డి నుంచి భారీగా తరలిన విద్యార్థులు, యువజన నాయకులు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన "యూత్ డిక్లరేషన్" హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపిస్తూ, భారత్ రాష్ట్ర సమితి (బీ=ారా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లి"యువ సంగ్రామ సదస్సు"లిలో పాల్గొనేందుకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి విద్యార్థులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు, యువ కిశోరం చింతా సాయినాథ్ పర్యవేక్షణలో విద్యార్థులు, యువజన నాయకులు ఉత్సాహంగా సదస్సుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, పరీక్షల నిర్వహణ, యువత సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. యువత సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి, వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు విజయవంతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శ్రీహరి, జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్, కౌన్సిలర్ సోమశేఖర్, యువజన విభాగం అధ్యక్షుడు వాజీద్, నాని, ఎర్ర సంక్షయ్ గౌడ్ అడ్వకేట్ .సదాశివపేట, కొండాపూర్, కంది, సంగారెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు పాండు నాయక్, రోషన్, నాగేష్, ఏజాజ్, అఖిల్, చిన్నా, అక్షయ్, కార్తిక్, నవీన్, సందీప్ గౌడ్, పవన్, యువ సర్పంచులు హరిప్రసాద్, వినోద్, సందీప్, ఖాదర్, సుభాష్, అలాగే నాయకులు చక్రి, నగేష్, బాబుజీ, శేఖర్, పర్వేద్ ప్రభాకర్ రెడ్డి, దప్పు నర్సింహులు, అహ్మద్, సాయి కిరణ్ రెడ్డి, చందు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించేందుకు సమన్వయంతో పనిచేయాలి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి జూలై 18:--జిల్లాలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి, అనుమానితులను సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స కోసం రిఫర్ చేసే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్ఇఆర్పి శాఖ, యునో ట్రెస్ట్ ఫౌండేషన్, గ్రాన్యూల్స్ ఇండియా, సంస్థల సమన్వయంతో రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, ముందస్తు నిర్ధారణ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించడం, గ్రామ స్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం, అనుమానిత కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేసే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స

## తల్లితండ్రులు కూడా ఉన్నత విద్యావంతులు కావాలి

ప్రధానోపాధ్యాయులు లోకనాథం




హత్నూర 18 జులై (ప్రజా జ్యోతి)మండలంలోని నస్తీపూర్ ప్రాథమిక పాఠశాల లో శనివారం నాడు పేరెంట్స్ టీచర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకనాథం మాట్లాడుతూ విద్యార్థులకు మేము బోధించిన విద్యా నెలా నెలా ప్రగతి కనబడాలంటే మీరు కూడా పిల్లలతో పాటు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. వారికి బోధించాలి మీరు చదువుకోవాలన్నారు. ఈ వయసులో కూడా విద్యాభ్యాసం చేయడానికి మా వంతు సహాయం అందిస్తామని అన్నారు. ఓపెన్ టెన్త్ ఇంటర్ డిగ్రీ కోసం ముందుకు రమ్మని పిలుపునిస్తే 13 మంది స్పందించారని అందులో 8 మంది ఇంటర్ కోసం,5మంది డిగ్రీ చదవడానికి పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. తదుపరి విద్యార్థుల తల్లులు మధ్యాహ్న భోజనం చేసి శుచి శుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లోకనాథం, ఉపాధ్యాయులు నరేష్,వాలంటీర్ ప్రవళిక,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదలకు గ్రామ పంచాయతీ చర్యలు



**అందోల్, జూలై 18, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించిన నేరడి గుంట-మక్తాగూడెం గ్రామ పంచాయతీ, నేరడిగుంట జెడ్పీహెచ్ఎస్‌లో తాగునీటి సౌకర్యాల అభివృద్ధి పనులను ప్రారంభించింది. విద్యార్థులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. విద్య, ఆరోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని తెలిపారు. త్వరలోనే తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమై విద్యార్థులకు ఇబ్బందులు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తండ్రి జ్ఞాపకార్థం మారేపల్లి అభివృద్ధి చేస్తున్న మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి.





**కొండాపూర్ ప్రజా జ్యోతి** తండ్రి జ్ఞాపకార్థంగా మారెపల్లిలో అభివృద్ధి చేసి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి అన్నారు. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని మారెపల్లి లో పట్లోళ్ల నారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకర్థం ఆయన కుమారులు మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి లు తమ సొంత నిధులు 20 లక్షలతో మారెపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు లాప్టాప్ లను అందజేశారు. మారేపల్లిలో మురికి కూపంగా మారిన కొత్త కుంటను అభివృద్ధి చేసి బతుకమ్మ మెట్లు నిర్మించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 లక్షలతో విద్యార్థులకు శౌచలాయాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం కుమారులు ప్రభుత్వ పాఠశాల చర్య విద్యార్థులకు అండగా నిలవడం గ్రామ అభివృద్ధికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఎంఈఓ దశరథ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నారాయణ రెడ్డి కుమారులు తోడ్పాటునివ్వడం ఆనందంగా ఉందన్నారు. స్టేట్ బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లను డైరెక్టర్ రాజేష్ తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, మాజీ సర్పంచ్ లు వెంకటేశం గౌడ్, రుక్మోద్దీన్, సొసైటి చైర్మన్ రాజు, ఉప సర్పంచ్ పట్నం శ్రీకాంత్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దండు కదిలిన గులాబీ..

-మొదటిపేజీ తరువాయి

రింగ్ రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గులాబీ జెండాలతో నినాదాలు చేస్తూ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సరూర్‌నగర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ లో తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. యువత ఆ హామీలను నమ్మి కాంగ్రెస్‌కు అధికారం అప్పగించినా, రెండున్నరేళ్లు గడిచినా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఆరోపించారు.ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తున్న నిరుద్యోగులకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. యువత భవిష్యత్తును గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. ఎన్నికల ముందు "ఓటు కొట్టు.. జాబ్ పట్టు" అంటూ ప్రచారం చేసిన నాయకులు, ఇప్పుడు నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలకు అసాధ్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే



అన్నారు. 2028లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు మళ్లీ సువర్ణయుగం ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీ, సమావేశంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, యువత, మహిళలు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై స్పెషల్ ఆఫీసర్ ఆదేశాలు



రాయికోడ్ జూలై 18 (ప్రజా జ్యోతి): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఏ. జగదీష్ గారి అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,పెండింగ్‌లో ఉన్న పనులు,ప్రజలకు అందిస్తున్న సేవలు,శాఖల వారీగా చేపడుతున్న కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఏ. జగదీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా వీబీజీ రామ్ జీ కార్యక్రమానికి సంబంధించిన పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన,నాణ్యమైన సేవలు అందించాలని,ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొని తమ శాఖల పురోగతి నివేదికలను సమర్పించగా,పెండింగ్ అంశాలపై చర్చించి అవసరమైన సూచనలు స్వీకరించారు.

## పోలీసులలో వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకే పోలీసు డ్యూటీ మీట్‌ల నిర్వహణ.

-మొదటిపేజీ తరువాయి



వారిని రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడానికి, జోన్-ఎ× (చార్మినార్) లో కమిషనరేట్స్ మినహా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు చెందిన 43-మంది అధికారులు, సిబ్బందికి, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ టీంలకు ఈ రోజు జోనల్ స్థాయి డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగిందని, ఈ జోనల్ డ్యూటి మీట్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు మొదటివారంలో మేడ్చల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. పోలీసుల ప్రతిభను వెలికి తీయడానికే పోలీసు డ్యూటీ మీట్.. నిర్వహించడం జరుగుతుందని ఈ డ్యూటీ మీట్ నందు సైంటిఫిక్ ఎవిడెన్స్, నేరం జరిగిన తర్వాత నేరస్థలాన్ని ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, నేరస్థలం నందు క్లూస్ ఏ విధంగా సేకరించాలి, కంప్యూటర్ పరిజ్ఞానం, మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పని తీరుపై పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ నందు సత్తా చాటి, అనంతరం నవంబర్ లో జరిగే నేషనల్ స్థాయి డ్యూటీ మీట్ కు అర్హత సాధించాలి అన్నారు. దర్యాప్తు (ఇన్వెస్టిగేషన్) అనేది పోలీసుల పనితీరుకు అద్దం పట్టే కీలక అంశమని, ఈ డ్యూటీ మీట్ ద్వారా దర్యాప్తులోని మెళకువలను మరింత సమర్థవంతంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి కేసును శాస్త్రీయ పద్ధతిలో, నాణ్యమైన దర్యాప్తుతో ఛేదించినట్లయితే ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డియస్పి సురేందర్ రెడ్డి, ఎ.ఆర్.డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్స్ రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్స్ సదా నాగరాజు, డ్యూటి మీట్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు గర్వకారణం స్కైరూట్ భాగస్వామ్యం

### విక్రమ్-1 విజయంపై మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం



**అందోల్, జూలై18 (ప్రజాజ్యోతి):** విక్రమ్-1 ప్రయోగం విజయవంతం కావడం భారత అంతరిక్ష రంగం సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ విజయాన్ని సాధించిన ఇస్రో, స్కైరూట్ ఏరోస్పేస్ బృందాలకు ఆయన అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ ఈ చారిత్రాత్మక మిషన్‌లో కీలక భాగస్వామ్యం కావడం తెలంగాణకు గర్వకారణమని మంత్రి అన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని, అంతరిక్ష పరిశోధనలో మరిన్ని విజయాలు సాధించి ప్రపంచ వేదికపై మరింత గుర్తింపు పొందాలని మంత్రి ఆకాంక్షించారు.

## మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స

# అందించేందుకు సమన్వయంతో పనిచేయాలి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి జూలై 18:--జిల్లాలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి, అనుమానితులను సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స కోసం రిఫర్ చేసే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్ఇఆర్పి శాఖ, యునో బ్రెస్ట్ ఫౌండేషన్, గ్రాన్యూల్స్ ఇండియా, సంస్థల సమన్వయంతో రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, ముందస్తు నిర్ధారణ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించడం, గ్రామ స్థాయిలో స్క్రీనింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం, అనుమానిత కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేసే వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్ఈఆర్ పి తో పాటు సంబంధిత అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు పరీక్షల అవసరంపై విస్తృత ప్రచారం నిర్వహించి, ఎక్కువ మంది మహిళలు స్క్రీనింగ్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, స్క్రీనింగ్ శిబిరాల నిర్వహణలో ఎస్ఈఆర్ పి శాఖ, యునో బ్రెస్ట్ ఫౌండేషన్, గ్రాన్యూల్స్ ఇండియాకు అధికారులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జ్యోతి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.లలిత దేవి , డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తల గొడవ..

## 18 రోజుల పసికందు బలి

**జోగిపేటలో విషాదం.. తండ్రిపై హత్య కేసు నమోదు**





**అందోల్, జూలై18, (ప్రజాజ్యోతి):** భార్యాభర్తల మధ్య జరిగిన కుటుంబ కలహం ఓ అమాయక పసికందు ప్రాణాలను బలితీసుకున్న విషాద ఘటన శనివారం జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో చోటుచేసుకుంది. కేవలం 18 రోజుల వయస్సున్న శిశువుపై తండ్రి దాడి చేయడంతో చిన్నారి మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భరత్‌నగర్ కాలనీకి చెందిన పోతరాజు కృష్ణ, అల్లం గౌరమ్మ దంపతుల మధ్య కుటుంబ సమస్యల నేపథ్యంలో తరచూ గొడవలు జరుగుతుండేవి. శనివారం ఉదయం కూడా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, ఆవేశానికి లోనైన కృష్ణ ఉయ్యాలలో నిద్రిస్తున్న తన 18 రోజుల కుమారుడిపై దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన శిశువును తల్లి వెంటనే జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అయితే 108 అంబులెన్స్‌లో సంగారెడ్డికి తరలిస్తుండగానే శిశువు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి గౌరమ్మ ఫిర్యాదు మేరకు నిందితుడు పోతరాజు కృష్ణపై హత్య కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు జోగిపేట ఎస్ఐ గిరి శ్రీకాంత్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపగా, కుటుంబ కలహం కారణంగా అమాయక శిశువు ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు

# వత్తాసు పలుకుతున్న ఎంఈఓ

- ఖేడ్ ఎంఈఓ విశ్వనాథ్‌ను సస్పెండ్ చేసి సీబీఐ విచారణ జరపాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 18:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ మండల విద్యాధికారి విశ్వనాథ్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, ఆయనపై సీబీఐ విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ఉమ హారతికి శనివారం వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. సతీష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో లేని స్థాయిలో ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, టైలు, బెల్టులు, షూస్, నోట్‌బుక్స్ పేరుతో అదనపు భారం మోపుతున్నారని విమర్శించారు. అనేక ప్రైవేట్ పాఠశాలలు కనీస ఆటస్థలం లేకుండా, వాణిజ్య భవనాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నప్పటికీ స్థానిక ఎంఈఓ విశ్వనాథ్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు,



యూనిఫాంలు, టైలు, బెల్టులు, షూస్ విక్రయించకూడదని ఉన్నప్పటికీ, వాటికి అనుమతి ఉందని ఎంఈఓ చెప్పడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు.
ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఎంఈఓ విశ్వనాథ్‌పై సీబీఐ విచారణ జరిపించి, తక్షణమే సస్పెండ్ చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి స్వరాజ్, డివిజన్ ఉపాధ్యక్షుడు రంజిత్, నాయకులు రాజు, యోహాను, రూబెన్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్ కె. శివ శ్రీనివాస్



**కల్హే ర్. 18.జూలై. ప్రజా జ్యోతి** కల్హేర్ మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు 90 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తహశీల్దార్ కె. శివ శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని మార్డి గ్రామంలో కొనసాగుతున్న సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఎస్ఐ మల్లీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు దేవిద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రంజోల్ గ్రామంలోని బాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్

**టీచర్స్ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు రమేష్ రెడ్డి బసంతపూర్**



**జహీరాబాద్, జూలై 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోని బాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో నేడు నిర్వహించిన పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో బీజేపీ జహీరాబాద్ టౌన్--2 అధ్యక్షుడు, యువ రైతు రమేష్ రెడ్డి బసంతపూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన విద్యా సామగ్రిని అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రమేష్ రెడ్డి బసంతపూర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజోల్ గ్రామంలోని బాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్

**టీచర్స్ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు రమేష్ రెడ్డి బసంతపూర్**




**జహీరాబాద్, జూలై 18( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోని బాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో నేడు నిర్వహించిన పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో బీజేపీ జహీరాబాద్ టౌన్--2 అధ్యక్షుడు, యువ రైతు రమేష్ రెడ్డి బసంతపూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో మరింత రాణించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన విద్యా సామగ్రిని అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్క రించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రమేష్ రెడ్డి బసంతపూర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల నిరీక్షణకు తెర.. కొడుపల్లి లింగం వీధిలో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం



**కల్హే ర్. 18.జూలై. ప్రజా జ్యోతి.** కల్హేర్ మండలం లో దశాబ్దాలుగా సిమెంట్ రోడ్డు కోసం ఎదురుచూస్తున్న కొడుపల్లి లింగం వీధి ప్రజల కల నెరవేరుతోంది. స్థానిక సర్పంచ్ కోడి గంగారం, ఉపసర్పంచ్ పి. మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సుమారు 50 సంవత్సరాలుగా బురద, గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ వీధిలో, “నేనున్నాను.. మా ప్రభుత్వం ఉంది” అనే సంకల్పంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు నాయకులు తెలిపారు. సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు కూడా తగ్గనున్నాయని పేర్కొన్నారు.

## విద్యపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఎక్కడా ?

**మల్చెల్మ ఉన్నత పాఠశాలకు కొత్త భవనం నిర్మించాలి**

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం డిమాండ్**






**జహీరాబాద్, జూలై 18 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మండలం మల్చెల్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఆకస్మికంగా సందర్శించగా పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిని కూలిపోయే దశకు చేరుకోవడంతో ఉర్దు మీడియం ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చి షిఫ్టుల పద్దతిలో నడిపి స్తున్నట్లు తెలిసింది,ఉదయం 8 నుండి మధ్యాహ్నం12.30 వరకు ప్రాథమిక పాఠశాల, మధ్యహ్నాం 12.నుండి 4.30వరకు ఉన్నత పాటశాల నడిపిస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూడా రెండున్నర సంవత్సరాలు అయినా కూడా ఉన్నత పాఠశాలకు కొత్త భవనం నిర్మించక పోవడం విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేయడమే, ప్రాథమిక పాఠశాల 1నుండి 5 తరగతులకు 85 మంది విద్యార్థులు ఉండగా అక్కడ 5 గురు టీచర్లు ఉండాలి కానీ ఇద్దరు టీచర్లు మాత్రమే కలరు తల్లిదండ్రులను విచారించగా టీచర్ల కొరత వల్ల విద్యార్థులు సక్రమంగా చదవలేక పోతున్నారని తెలిపారు. గ్రామాలలో వ్యవసాయ పనులకు,కూలి పనులకు తల్లిదండ్రులు ప్రొద్దున్నే వెళ్లిపోతుంటారు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే పిల్లలు 12.30 కె ఇంటికి వెళ్లి ఏమి చేయాలి, 6నుండి 10 వరకు చదివే విద్యార్థులు విద్యా బోధన సమయం సరిపోక నష్టపోతున్నారు ఈ అయోమయ పరిస్థితుల వల్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపో తున్నది. ప్రక్కనే ఉన్న వసతి గృహం అది కేవలం కట్టిన 15 సంవత్సరాలకె భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నది దింతో అక్కడి నుండి వసతి గృహాన్ని ఎత్తివేయడం జరిగింది ఆభవనం కట్టించిన అధికారులపైన,కట్టిన కాంట్రాక్టర్ పైన గాని ఏమి చర్యలు తీసుకోకుండా హాస్టల్ ను మూసివేయడం దారుణం,.హాస్టల్ ను మూసివేయడం వల్ల విద్యార్థుల సంఖ్య 250 నుండి132కు తగ్గిపోయింది, ప్రభుత్వానికి విద్య పైన ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతున్నది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రాథమిక ఉన్నత పాటశాలకు కొత్త భవనాన్ని మంజూరు చేయాలని, పాఠశాలలో ఉన్న టీచర్ల ఖాళీలను భర్తీచేయాలని డిమాండ్, హాస్టల్ కట్టిన, కట్టించిన,అధికారులు, కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకుని హాస్టల్ ను పునరః ప్రారంభించాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహినో ద్దీన్, యస్, గోపాల్, ఆనంద్, యం.డి.సాదిక్, యం. మల్లేశం, మాణిక్ రెడ్డి, ఘోరేప్ప, నసిర్, లాల్ మొహ్మద్,.పవన్ రాథోడ్, మేఘనాథ్, గోపాల్, ఇతరులు ఉన్నారు.

## నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డితో బీజేపీ నాయకుల సమావేశం



**కల్హే ర్ , జూలై 18 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డిని ఖానాపూర్ (కే) గ్రామంలోని ఆయన నివాసంలో బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ తీరుతెన్నులు, మండలంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై వారు సుదీర్ఘంగా చర్చించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలని అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అనిల్ కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన

**ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు**




**జహీరాబాద్, జూలై 18 ( ప్రజా జ్యోతి న్యూస్ )** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలిచే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ సిఎంఆర్ ఎఫ్ (జవీ=ఖీ) ద్వారా మంజూ రైన చెక్కులను శనివారం కోహీర్ మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ?.2,38,500 /- విలువ గల చెక్కులను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిస్తూ, అవసర మైన ప్రతి సందర్భంలో ప్రజలకు అండగా ఉంటా మని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా ఎల్‌నినో సమీక్షకు సర్వం సిద్ధం చేయాలి

## జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన ఈ నెల 20న సమీక్ష సమావేశం





**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన** సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 18:–ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులపై ఈ నెల 20న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన నిర్వహించనున్న సమీక్ష సమావేశానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ఈ నెల 20న ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించనున్న సమీక్ష సమావేశాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారుల సమన్వయంతో జిల్లా ఇన్‌చార్జి మంత్రుల అధ్యక్షతన ఉమ్మడి జిల్లా స్థాయిలో సమగ్ర సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో వర్షాభావ పరిస్థితులు, తాగునీటి లభ్యత, జలాశయాల నీటి నిల్వలు, వ్యవసాయ, ఉద్యాన పంటల పరిస్థితి, ప్రత్యామ్నాయ పంటల సాగు, భూగర్భ జలాల పరిస్థితి, విద్యుత్ సరఫరా, తాగునీటి పంపిణీ, నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 20న జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి అన్ని శాఖలు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, తాగునీటి లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, వ్యవసాయ, ఉద్యాన పంటల స్థితిగతులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, భూగర్భ జలాల పరిస్థితి, విద్యుత్ సరఫరా, నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై శాఖల వారీగా సమగ్ర వివరాలతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసి సమావేశంలో సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్‌డీఓ (పీడీ) జ్యోతి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్





ఎంఈఓ బుచ్చ నాయక్, ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూలై 18:** వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు--తల్లిదండ్రుల సమావేశం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి బుచ్చ నాయక్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ చదువుతో పాటు మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించిన ఆయన, తల్లిదండ్రులు పిల్లల విద్యపై నిరంతరం శ్రద్ధ చూపాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపు, హాజరు శాతం మెరుగుదల కోసం చేపడుతున్న ప్రత్యేక చర్యలను తల్లిదండ్రులకు వివరించారు. సమావేశంలో గత జూన్ నెలలో 100 శాతం హాజరు సాధించిన విద్యార్థులను ఎంఈఓ బుచ్చ నాయక్, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి విద్యార్థి నిరంతర హాజరుతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని విద్యాభివృద్ధిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## బీబీపేటలో సీసీ రోడ్ల నిర్మాణంపై ఎంపీడీవోకు వార్డు సభ్యుల ఫిర్యాదు



**కల్హేర్, జూలై 18 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట గ్రామంలో చేపడుతున్న సీసీ (కాంక్రీట్ సిమెంట్) రోడ్ల నిర్మాణ పనులపై వార్డు సభ్యులు ఎంపీడీవో హరినందరావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం లేకుండానే ఏకపక్షంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారని వారు ఆరోపించారు. అలాగే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇప్పటికే ఉన్న పాత రోడ్లపైనే మళ్లీ సీసీ రోడ్లు వేయడం వల్ల ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా పనులు నిర్వహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న ఖేడ్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 18:** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంగారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 22వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకుడు లక్ష్మణ్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. జిల్లాలోని పేద ప్రజలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కన్వీనర్ జోజి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి. రాములు యాదవ్‌తో పాటు ఇతర రాష్ట్ర నాయకులు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఓఎల్ నినోపై అప్రమత్తతే ఆయుధం...
# ప్రత్యామ్నాయ పంటలే రైతన్నకు రక్ష!

ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన
వ్యవసాయ అధికారి రూన్సీ

**వెల్దుర్తి, (ప్రజాజ్యోతి ) జూలై 18:** వెల్దుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులు, వాటి ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి రూన్సీ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు పనులు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ సాగు విధానాలను పాటించాలని కోరారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, ఎరువుల నిర్వహణ వంటి అంశాల్లో



వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుంటే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులతో ప్రత్యక్షంగా చర్చించి, ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, సాగు నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు

రైతుల భవిష్యత్తు కోసం కీలక నిర్ణయం.. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు
మండల వ్యవసాయ అధికారి కవిత



**వెల్దుర్తి -మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) జూలై 18:** మాసాయిపేట రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారే అవకాశమున్నందున, అధిక నీటి అవసరమున్న వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ వానాకాలంలో కందులు, పెసర్లు, మినుములు, అలసందలు, నువ్వులు, వేరుశనగ, ఉలవలు, పొద్దుతిరుగుడు, ఆముదం, జొన్నలు, సజ్జలు, రాగులు, అలాగే వివిధ రకాల కూరగాయల సాగు రైతులకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. తక్కువ వ్యవధిలో దిగుబడి ఇచ్చే ఆరుతడి పంటల సాగు ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. భూగర్భ జలాల సంరక్షణ దృష్ట్యా వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు. మండలంలోని రైతులు పంటల మార్పిడి విధానాన్ని అనుసరించి మెరుగైన ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ సాంకేతిక సలహాలు, మార్గదర్శకాలు అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, ఏపీఎస్ డైరెక్టర్లు, రైతులు, విత్తన డీలర్లు, ఎంపీఈఓ, మండల వ్యవసాయ అధికారి కవిత, ఏఈవో భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## అగర్వాల్ కాలుష్యం ఆందోళకరం

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కాలుష్యం...
రంగయ్యపల్లి మహిళలతో ప్రజావాణి కి వెళ్తాం
పరిశ్రమ ఎత్తివేసే వరకు పోరాటం ఆగదు
మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి





**మనోహరాబాద్, జూలై 18( ప్రజా జ్యోతి )** వెదజల్లుతున్న ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రంగాయిపల్లి గ్రామం లోని ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమ నుండి వచ్చే కలుషిత వ్యర్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసి పరిశ్రమ విస్తరణ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థాల వల్ల రైతుల పంటలు పండని స్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజలను భయపెట్టి కేసులతో బెదిరింపులకు దిగడం ఆపాలని. పరిశ్రమ విస్తరణ పనులు ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అధికారులు ప్రజలకు మేలు చేయాల్సింది పోయి పరిశ్రమ యాజమాన్యం కు వత్తాసు పలుకుతూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. కాలుష్యం తో ప్రజలు, మూగ జీవాల ప్రాణాలు ఎన్ని పోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమ విస్తరణ పనులు ఆపాలని ప్రజలందరితో కలిసి కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, నాయకులు అర్జున్, బిక్షపతి, నాగభూషణం, సర్పంచ్ సాయికుమార్, లక్ష్మణ్ సింగ్, శేఖర్, మల్లేష్ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై కీలక సమావేశం

ఎంపీడీవో జెట్టి విగ్నేష్





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూలై 18:** గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలుపై వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కీలక సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి విగ్నేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని గ్రామా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విగ్నేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రణాళికలను సిద్ధం చేసి సమర్థవంతంగా అమలు చేయాలని సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళికే బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించి, అధికారులు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

**హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో**

శివ్వంపేట



**ప్రజాజ్యోతి జులై 18 :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలో గల చెండి,పాంబండ రెండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాత కె.వి. సోమయాజులు, సీనియర్ అకౌంటు ఆఫీసర్, విద్యుత్ శాఖ వారి సహకారంతో శనివారం నాడు ఒక్కొక్క విద్యార్థికి 7నోట్ పుస్తకాల చొప్పున అందజేశారు. కె.వి. సోమయాజులు, సహకారంతో మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఉన్నటు వంటి విద్యార్థులకు నోటుపుస్తకాలు, పంపిణీ చేస్తున్నందుకు ఉపాధ్యాయ బృందం, విద్యార్థి తల్లిదండ్రులు తరపున కె.వి సోమయాజులు,కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్, ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉపాధ్యాయులు సధన్ కుమార్, శ్రీధర్రావు, వేణుగోపాలరెడ్డి, వామనశర్మ, శ్రీవాణి పాల్గొన్నారు.

# నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాజిరెడ్డి మాకొద్దు.





టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం.
శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ఆగ్రహం.

**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 18 :** ఎన్నో ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ జెండాను మోసి ఎంతో కష్టపడి పనిచేసి ప్రతిపక్షంలో ఉన్న పార్టీని అధికారంలోకి తెస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మమ్ముల్ని పట్టించుకోవడం లేదని శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం గాంధీ భవన్ లో పిర్యాదు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, ఆధ్వర్యంలో సీనియర్ నాయకులంతా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ను కలిసి వినతిపత్రం అందజేశారు.
“కారు” కాంగ్రెస్ పార్టీ నాయకులకే ప్రాధాన్యతపై ఆగ్రహం.
కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి శత విధాలా శ్రమించి అప్పటి అధికార పార్టీతో ఢీకొన్ని అష్టకష్టాలు పడ్డామని మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లు కెసిఆర్ ప్రభుత్వంలో ఉండి అధికారాన్ని అనుభవించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కారు పార్టీలో నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, ప్రాధాన్యత ఇవ్వడమేంటనీ ఆయన మండిపడ్డారు.గత అసెంబ్లీ ఎన్నికలలో రాజిరెడ్డి పోటీ చేస్తే గులాబీ పార్టీ అభ్యర్థికి ఓటేసిన ప్రస్తుత కాంగ్రెస్ నాయకులను వెంటేసుకొని తిరగడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులను పక్కన పెట్టి, మండల పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వకుండా గ్రామాలలో రాజిరెడ్డి, కార్యక్రమాలను చేపట్టడమేంటని ఆయన దుయ్యబట్టారు. రాజిరెడ్డి వ్యవహార శైలి నచ్చక కొంత మంది సీనియర్లు పార్టీకి దూరంగా ఉండే దౌర్భాగ్యమొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి సునీతారెడ్డి,పార్టీని విడిచి వెళ్లిన గాని మండలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడింది మేమని.. ఇప్పుడున్న ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, కాదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించి నర్సాపూర్ పార్టీ బలోపేతం కోసం పార్టీ ఇంచార్జి రాజిరెడ్డి,ని మార్చాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

## గ్రామ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

**పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 18 :** ప్రజల భద్రత. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మాటల్లో కాదు .చేతుల్లో అభివృద్ధి లక్ష్యంగా నిరంతరంగా గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నట్లు మనోహరాబాద్ మండల పరిధిలోగల పోతారం సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ అన్నారు. తమ సొంత నిధులతో పోతరం గ్రామం నుండి గ్రామ శివారు వరకు స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి ఎలక్ట్రికల్ స్తంభాలు ఏర్పాటు కార్యక్రమాన్ని శనివారం నాడు వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ స్వయంగా పర్యవేక్షిస్తూ ఉపసర్పంచ్ దుర్గమ్మ నరేంద్ర, తో కలిసి పనులు నాణ్యతగా జరిగేలా దగ్గరుండి స్తంభాల ఏర్పాట్ల ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మన్నె సురేష్, సంకి శ్రీకాంత్, చిల్మెల పవన్ గౌడ్,తదితరులు పూర్తి సహకారం అందించారు. అదేవిధంగా తలారి ప్రశాంత్,రాకేష్ గౌడ్, మంజుల నాగరాజు గౌడ్,తదితరులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు సహకారాన్ని కూడా అందిస్తున్నారు. పోతారం గ్రామపంచాయతీ అభివృద్ధిలో చారిత్రాత్మక ముందడుగు వెయ్యాలన్నదే తమ ముఖ్య ఉద్దేశమని సర్పంచ్ పుట్ట వినోద మహేందర్, అంటున్నారు. అభివృద్ధి విషయంలో తమ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలందరూ పూర్తి సహకారం అందిస్తున్నారని సర్పంచ్ పుట్ట వినోద మహేందర్, అభిప్రాయపడ్డారు. జిల్లాలో కూడా పోతారం గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో. అందరి సహకారంతో ముందుకు వెళు న్నట్లు తెలిపారు.

## బండి, ఈటెల మధ్య సయోధ్య రంగంలోకి దిగిన అధిష్టానం

**హైదరాబాద్:** తెలంగాణలో అధికారంలోకి రావాలని చాలా కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇప్పటికే వేరే పార్టీల నుంచి నేతలను ఆహ్వానించాలని చెప్పిన హైకమాండ్, నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఎవరికి వారుగా ఉంటున్న తీరుపై అసహనంతో ఉంది. అందుకే వారిని ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని చూస్తోంది. అందుకు పార్టీ దూగా ఉన్న అభయ్ పాటిల్ జోక్యం చేసుకున్నారు. ఇద్దరి నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం. దీనికి సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదిక అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్న బీజేపీ ఆ దిశగానే వ్యూహాలను రచిస్తోంది. అందులో భాగంగా ముందు పార్టీని దారిలో పెట్టాలని చూస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు అడుగుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాలు, బలహీనతలపై స్టడీ చేస్తోంది. ఈ రిపోర్టుల్లో నేతల మధ్య కోఆర్డినేషన్ లేదని తేలింది. అసలు ఒకరిద్దరు నేతల మధ్య సఖ్యత లేదని, తారాస్థాయిలో విభేదాలు ఉన్నట్టు వెల్లడైంది. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన రిపోర్టులను పరిశీలించిన అనంతరం ముందుగా పార్టీ నేతలను దారిలోకి తీసుకురావాలని చూస్తోంది. ముఖ్యంగా ఈటల రాజేంద్ర, బండి సంజయ్ మధ్య ఉన్న విభేదాలు పార్టీకి చాలా ఇబ్బందిగా మారుతున్నాయని తెలుసుకుంది. ముందు వారిద్దరితోనే పార్టీ ప్రక్షాళన మొదలుపెట్టాలని చూస్తోంది. దీని కోసం పార్టీ దూతగా అభయ్ పాటిల్‌ను ఢిల్లీ నుంచి పంపించారు. అభయ్‌పాటిల్ వచ్చీరాగానే సంజయ్, ఈటలతో భేటీ రిపారు. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసంలో ఈ సీక్రెట్ సమావేశం జరిగింది. ఇద్దరి నేతలు వారి వారి సమస్యలను ఆయన ముందు ఉంచారు. పార్టీలో చేరినప్పటి నుంచి ఒకరంటే ఒకరికి పడటం లేదని తేలింది. ఒకరిపై ఒకరు సీరియస్ ఫిర్యాదులు చేసుకున్నారు. దీనిపై అధిష్ఠానంతో మాట్లాడతాని ప్రస్తుతానికి కోఆర్డినేషన్‌తో కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇరువురి నేతలకు అభయ్ హైకమాండ్ మాటగా చెప్పినట్టు తెలుస్తోంది. ఈ సమావేశం జరిగిన తర్వాత ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడామని అన్నారు.నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని వాటికి చెక్ చెప్పడానికే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. ఒక కుటుంబ పార్టీగా తాము మాట్లాడుకున్నామని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికే అంతా కలిసి కట్టుగా పని చేస్తామని తెలిపారు. తెలంగాణ మహిళా రిజర్వేషన్లు, సీట్ల సంఖ్య పెరుగుతుందని అన్నారు. తెలంగాణ జమిలీ ఎన్నికలే వస్తాయని లక్ష్మణ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఈటల రాజేందర్, బండి సంజయ్ ఎంపీ లక్ష్మణ్ పక్కనే ఉన్నారు. అంతకంటే ముందు వారంతా ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టం

**హైదరాబాద్ :** పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఆర్బిటల్-క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్-1ను విజయవంతంగా పరీక్షించిన స్కైరూట్ ఏరోస్పేస్కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మిషన్ ఆగమన్లో భాగంగా నిర్వహించిన విక్రమ్-1 టెస్ట్ ఫ్లైట్-1 విజయం భారత అంతరిక్ష రంగ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్కు చెందిన స్పేస్-టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఈ విజయం దేశం అంతరిక్ష సాంకేతిక రంగంలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. అంతరిక్ష అన్వేషణలో భారత యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తల ప్రతి భను ప్రపంచానికి చాటిచెప్పే ఘనత స్కైరూట్కు దక్కిందని ప్రశంసించారు. ఈ ఏడాది ఏప్రిల్లో శంషాబాద్లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్లో ఉన్న స్కైరూట్ ఏరోస్పేస్ మ్యాక్స్-క్యూ క్యాంపస్ను సందర్శించిన సందర్భంగా, మిషన్ ఆగమన్ ప్రయోగ కార్యక్రమానికి ముందు విక్రమ్-1 ఫ్లైట్ హార్డ్వేర్ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రానికి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి గారు గుర్తు చేశారు. విక్రమ్-1 విజయవంతమైన టెస్ట్ ఫ్లైట్ తెలంగాణను ప్రపంచ స్థాయి ఏరోస్పేస్, స్పేస్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశలో మరో కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ విజయం ద్వారా ఏరోస్పేస్ ఆవిష్కరణలు, అధునాతన తయారీ రంగం, తదుపరి తరం అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణ అనువైన గమ్యస్థానంగా మరింత బలపడిం దని ముఖ్యమంత్రి తెలిపారు. స్కైరూట్ వంటి సంస్థల విజయాలు రాష్ట్రంలో పెట్టుబడు లను ఆకర్షించడంతో పాటు యువతలో శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంపొందించి, భావితర ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిస్తాయని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు

## నీట్ ర్యాంకర్లను అభినందించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ :** నీట్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల (టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల విద్యార్థులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఉన్నతాధికారులతో కలిసి విద్యార్థులు ఎంసీఆర్హెచ్ఆర్డీ బోధి పెవిలియన్లో ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్రీడాకారిణి ప్రవల్లికను అభినందించిన